# ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..



## విలేకరులు కావలెను

ఈరోజు తెలంగాణ పేపర్లో పనిచేయుటకు విలేకరులు కావలెను. మండల. జిల్లా. వారీగా కావాలి ఆసక్తిగలవారు నెంబర్కు ఫోన్ చేయగలరు

ఫోన్ నెంబర్ : 8008836669



పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ    ఎడిటర్ : టి రామకృష్ణ    సంపుటి : 01    సంచిక : 136 గురువారం 05-6-2025


- ఐపిఎల్‌లో విజేతగా నిలిచినఆర్‌సిబి జట్టు సన్మాన కార్యక్రమంలో విషాదం
- బెంగళూరు చిన్నస్వామిస్టేడియంలో తొక్కిసలాట
- న్యాయవిచారణకు ఆదేశించినకర్నాటక సిఎం సిద్ధరామయ్య
- మృతుల కుటుంబాలకు రూ.10లక్షలఎక్స్‌గ్రేషియా
- 35వేల మందిసామర్థం ఉన్న స్టేడియంలోకి 2లక్షల మంది అభిమానుల రాక
- గేట్లు బద్ధలుకొట్టుకొని దూసుకొచ్చిన అభిమానులు
- లాఠీఛార్జి, తొక్కిసలాట బౌరింగ్, వైదేహిఆసుపత్రులకు క్షతగాత్రులతరలింపు
- ఆసుపత్రులకు వెళ్లిబాధితులను పరామర్శించిన ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ సిఎం
- తొక్కిసలాటపై రాష్ట్రపతి దిగ్భ్రాంతి
- హృదయ విదారక ఘటన : ప్రధాని

# విజయోత్సవంలో అపశ్రుతి



## ఆర్సీబీ విక్టరీ పరేడ్‌లో తొక్కిసలాట -11మంది దుర్మరణం

క్రికెట్‌లో రాయల్ ఛాలెంజ్ బెంగళూరు (ఆర్సీబీ) విజయోత్సవ వేడుక 11 మంది ప్రాణాలను బలిగొంది. 50 మందికి గాయాలు అయ్యాయి. వీరిలో ఆరుగురు పరిస్థితి విషమంగా ఉంది. స్థానిక ప్రఖ్యాత చిన్నస్వామి స్టేడియంలో ఈ దారుణ ఘటన జరిగింది. మృతులలో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. ఐపిఎల్‌లో కర్నాటకకు చెందిన ఆర్‌సిబి జట్టు విజయం సాధించడంతో కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యపు కర్నాటక క్రికెట్ అసోసియేషన్ (కెసిఎ) బుధవారం పెద్ద ఎత్తున విజయోత్సవ సభ ఏర్పాటు చేసింది. ఎందరో రాజకీయ నేతలు, సినీ దిగ్గజాలు, పలు రంగాలకు చెందిన వారు, వేలాదిగా తరలివచ్చిన ఈ కార్యక్రమంలో తొక్కిసలాట జరిగి, ఊపిరాడని స్థితిలో 11 మంది దుర్మరణం చెందారు. కార్యక్రమం ఇక్కడి విధాన్ సౌథ ఆవరణలో ఏర్పాటు అయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తరువాత ఈ ఐపిఎల్‌లో ఈ జట్టుకు తొలిసారి ఈ విజయం దక్కింది. దీనితో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ స్థాయిలో విజయోత్సవ సభ ఏర్పాటు చేసింది. కన్నడ భాషాభిమానం పొంగిపొర్లే కర్నాటకలో ఈ సభకు వేలాదిగా జనం తరలివచ్చారు. అయితే సరైన ఏర్పాట్లు లేకపోవడం, జనం అత్యుత్సాహంతో పరిస్థితి అదుపు తప్పి, తొక్కిసలాటకు దారితీసిందని వెల్లడైంది. క్రీడాభిమానులు ఒక్కసారి ముందుకు వెళ్లడంతో తొక్కిసలాటకు దారితీసింది. స్టేడియం ప్రవేశ ద్వారాల వద్ద జనం కేరింతలు చివరికి తొక్కిసలాటతో జనం గావుకేకల హాహాకారాల మధ్య విషాదానికి దారితీశాయి. తమ క్రికెట్ వీరులను దగ్గరి నుంచి చూడాలనే వెర్రితనం చివరికి వారి ప్రాణాల మీదికి తీసుకువచ్చింది. ఓ వైపు ఉత్సవం ముందు స్టేడియం బయట వేచి ఉన్న జనం అంతకంతకూ పెరిగిపోతూ ఉండటంతో వారిని అదుపు చేసేందుకు బెంగళూరు పోలీసు బృందాలు కష్టపడాల్సి వచ్చిం ది. ఓ దశలో వారిపై లాఠీఛార్జీకి కూడా దిగారు.
ఆర్‌సిబి గెలుపు ట్రోఫీతో జట్టు బెంగళూరుకు వచ్చింది. ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ ఇతరులు విమానాశ్రయానికి వెళ్లి జట్టుకు

మిగతా 2లో

బెంగళూరు: ఆర్సీబీ గెలుపు సంబరాలలో విషాదం చోటు చేసుకుంది.. ఐపిఎల్ ట్రోఫీని సాధించిన సందర్భంగా బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో నిర్వహించిన గెలుపు పరేడ్ కు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు.. దీంతో జరిగిన తొక్కిసలాటలో11 మంది దుర్మరణం చెందారు.. పలువురు గాయపడ్డారు.. వారిలో అనేకమంది పరిస్థితి విషమంగా ఉంది..కాగాబెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఈ విక్టరీ కార్యక్రమంలో గవర్నర్, సీఎం, మంత్రులు, టీమ్ సభ్యులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా తమ అభిమాన క్రీడాకారులను చూసేందుకు స్టేడియం లోపలికి ఒక్కసారిగా అభిమానులు తోసుకెళ్లారు.. బారికేడ్లు దూకి లోపలికి ప్రవేశించారు. ఒక్కసారిగా వేలాది మంది చొచ్చుకురావడంలో అభిమానులను పోలీసులు అదుపుచేయలేకపోయారు. ఈ సమయంలోనే తొక్కిసలాట జరిగింది.. అనేకమంది గాయపడ్డారు.. గాయపడిన వారిని చికిత్స కోసం తరలిస్తుండగా వారిలో 11 మంది మరణించారు..



# రెండు దశల్లో జనగణన

- జనగణనతోపాటే కులగణన కేంద్రం ప్రకటన
- 2026 అక్టోబర్‌లో మంచు కురిసే ప్రాంతాల్లో గణన
- 2027లో దేశంలోని ఇతర ప్రాంతాల్లో నిర్వహణ
- 16ఏళ్ల తరువాత తొలిసారిగా జరుగుతున్న జనగణన
- 1881 తరువాత కులగణన చేపట్టడం ఇదే తొలిసారి

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన దేశ జన గణన బృహత్తర కార్యక్రమ ఆరంభ ప్రకటన వెలువరించింది. భారతదేశ 16వ జ నాభా లెక్కలు (సెన్సస్) ఈసారి కులాల వారి జనాభా లెక్కింపులతో పా టు చేపడుతారని బుధవారం నాటి అధికారిక ప్రకటనలో తెలిపారు. 20 27 జనవరి 1 నుంచి ఈ ప్రక్రియ చేపడుతారని వివరించారు. ఇక ఈ జనగణనకు పేర్ల నమోదు సంబంధిత రెఫరెన్స్ తేదీని 2026 అక్టోబర్ 1గా ఖరారు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంలో జనగణన అందులోనూ ఈసారి కులాల వారిగా లెక్కింపు అనేది అత్యంత కిలక పరిణామం కానుంది. రెండు దశల్లో ఈ కార్యక్రమం సాగుతుంది. మంచు ఎక్కువగా కురిసే లద్ధాక్ ఇతర ప్రాంతాలలో ఈ జనాభా లెక్కల కార్యక్రమాన్ని 2027 మార్చి 1 నుంచి వేసవి కాల ఆరంభ దశలో చేపడుతారని ప్రకటనలో తెలిపారు. 2011 తరువాత 16 సంవత్సరాలకు ఈ సెన్సస్ జరుగుతుంది. కులగణనకు 30 లక్షలకు పైగా గణాంక కర్తలు ఎన్యూమరేటర్స్ విధుల్లోకి దిగుతారు. వారికి సూపర్‌వైజర్లు కూడా ఉంటారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు ఇళ్ల వరకూ వెళ్లి జనాభాలెక్కలకు దిగడం, ఇందులో భాగంగానే ఈసారి కొత్తగా

మిగతా 2లో



# అది కాంగ్రెస్ కమిషన్

- కెసిఆర్‌ను బద్నాం చేసేందుకే కాళేశ్వరం కమిషన్ రాజకీయ దురుద్దేశంతోనే నోటీసులు బనకచర్లను రేవంత్‌రెడ్డి ఎందుకు అడ్డుకోవడం లేదు? 8మంది బిజెపి ఎంపిలున్నా.. రాష్ట్రానికి ఎనిమిది రూపాయలు రాలేదు
- ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన ధర్నాలో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవిత

2లో

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్ : ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా ప్రభుత్వం బాధ్యత, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల సబ్ కమిటీని, అధికారుల కమిటీని నియమించారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సబ్ కమిటీ సభ్యులు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కేశవరావు తదితరులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యలపై మీ అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా నిర్ణయం తీసుకునే విధంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల కమిటీకి సూచించారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఉద్యోగుల సమస్యలపై నియమించిన త్రీమెన్ కమిటీ ఉద్యోగ సంఘాలతో పలుమార్లు సమావేశమై విజ్ఞప్తులను స్వీకరించారు. మీ వద్ద స్వీకరించిన సమాచారాన్ని కమిటీకి పలు దఫా లుగా వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయాం, ఇక ఎక్కువ కాలం పెండింగ్లో పెట్టకుండా ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపాలనదే ప్రభుత్వ ఆలోచన అని డిప్యూటీ సీఎం

మిగతా 2లో




2లో

## కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం.. తొక్కిసలాట ఘటనపై కిషన్ రెడ్డి

## ఊహించని రీతిలో జనం వచ్చారు : సీఎం సిద్ధరామయ్య



2లో



# జులై 21 నుంచి పార్లమెంట్

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకూ జరుగుతాయి. ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజూ బుధవారం విలేకరులకు తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ తేదీలను సిఫార్సు చేసిందని, ఈ మేరకు సమావేశాలను ఖరారు చేశామని ఆయన వివరించారు.
ఆపరేషన్ సిందూర్ ఇతర వీషయాలను చర్చించేందుకు వెంటనే పార్లమెంట్ ప్రత్యేక సెషన్ ఏర్పాటు జరగాలని ప్రతిపక్షాలు, ప్రత్యేకించి కాంగ్రెస్ పట్టుబడుతోంది.
ఈ దశలోనే విపక్షాల డిమాండ్ గురించి ఏమి చెప్పకుండా ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను వెల్లడించింది. మరి ప్రతిపక్షాల డిమాండ్ గురించి ఏం చెపుతారు? అని విలేకరులు ప్రశ్నించగా, అన్ని విషయాలను పార్లమెంటరీ నిబంధనల మేరకు వర్షాకాల సమావేశాల్లోనే చర్చించవచ్చునని మంత్రి జవాబు ఇచ్చారు.

# రెండు దశల్లో జనగణన

ఎవరెవరు ఏ కులానికి చెందిన వారు? అనే వివరాలను సేకరించడం అత్యంత సంక్లిష్టమైన అత్యంత శ్రమతో కూడిన కార్యక్రమం కానుంది. కులగణన వల్ల కులాలలో ఉన్న సామాజిక ఆర్థిక స్థితిగతుల గురించి విశ్లేషించుకునేందుకు వీలేర్పడుతుందని ప్రభుత్వం పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌తో పాటు హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి మంచుకురిసే ప్రాంతాల్లోనూ రెండో దశలో సెన్సస్ సాగుతుంది.

**1881 తరువాత ఇదే తొలి కుల ప్రాతిపదిక జనగణన**

భారతదేశంలో సమగ్ర కులాల వారి జనాభా లెక్కల ప్రక్రియ బ్రిటిష్ వారి హయాంలో 1881 నుంచి 1931 మధ్యకాలంలో సుదీర్ఘంగా సాగింది. అప్పటికి జనాభా తక్కువనే. ఇక యుపిఎ ప్రభుత్వం 2011లో బలాల వారిగా సామాజిక ఆర్థిక స్థితిగతుల ప్రాతిపదికన కుల గణన 'ఎస్ఇసిసి) ని నిర్వహించింది.అప్పుడు కులాలవారి కీలక సమాచారం సేకరించారు. అయితే తెలియని రాజకీయ కారణాలతో ఈ వివరాలను వెలుగులోకి తీసుకురాలేదు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పెద్ద ఎత్తున దేశంలో కులాల ప్రాతిపదికన జనాభా లెక్కల సేకరణ జరగాల్సిందేనని,

అప్పుడే బడుగు వర్గాల ఆర్థిక సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలిసి వస్తాయని పేర్కొంటూ వస్తోంది. ఇటీవలే ప్రధాని మోడీ ఈ డిమాండ్‌తో నిమిత్తం లేకుండానే దేశంలో కులాల జనగణన ప్రక్రియ ఉంటుందని ప్రకటించారు.

**తెలంగాణ, బీహార్‌లో మూడేళ్ల క్రితమే ఈ ప్రక్రియ**

కులాల వారి జనగణన ప్రక్రియను తెలంగాణ రాష్ట్రం, బీహార్‌లలో గత మూడేళ్లలోనే పూర్తి చేశారు. అయితే ఇది జాతీయ దృక్పథ అంశం కావడంతో ఈ సమగ్ర నివేదిక అధికారికంగా వెలుగులోకి రాలేదు. .సెన్సస్ సంబంధిత నోటిఫికేషన్ , రెఫరెన్స్ తేదీలను దాదాపుగా ఈ నెల 16 వ తేదీన వెలువరించే గెజిట్ ద్వారా ప్రకటిస్తారు. 1948 నాటి సెన్సస్ యాక్ట్ సెక్షన్ 3 నిబంధనల పరిధిలో ఈ గెజిట్ విడుదల అవుతుందని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి.

రాజ్యాంగ నియమావళి ప్రకారం దేశ జనాభా గణన అది ఏ రూపంలో సాగినా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుంది. సెవెన్త్ షెడ్యూల్‌లోని యూనియన్ లిస్ట్ 69 వ నిబంధన ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది.

రాష్ట్రాలు ఇప్పటివరకూ చేపట్టిన రాష్ట్రాలవారి జనగణనలు కేవలం రాజకీయ కోణాలతో , సమాజంలో అపోహలు సందేహాల కల్పనకు ఉద్దేశించినవే అని ఇవి అనధికారికం అని , పారదర్శకత లోపించినవి అని పైగా పలు హెచ్చుతగ్గులతో అసమగ్రరీతిలో సాగించినవే అని కేంద్రం బుధవారంనాటి ప్రకటనలో తెలిపింది.

ఈ ఏడాది ఎప్రిల్ 30వ తేదీన ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలోనే ఈసారి జనాభా గణనలో కులాల వారి జన గణన ఉంటుందని తెలిపారు. ఈ మేరకు ఈ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలోనే బీహార్, బెంగాల్‌లో జరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలోనే మోడీ సర్కారు ఈ ప్రక్రియకు దిగిందని కాంగ్రెస్ విమర్శించింది. కుల జనగణన తమ విజయం అని పేర్కొంటోంది. ఇక సామాన్యుడు అయితే ఎటువంటి కులగణన జరిగినా జరగకపోయినా తమ బతుకులు కథ వ్యథ ఇంతే అని వాపోతున్నాడు.

# అది కాంగ్రెస్ కమిషన్

**హైదరాబాద్ :** రాజకీయ దురుద్దేశంతోనే మాజీ సిఎం కెసిఆర్‌కు నోటీసులు ఇ చ్చారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వి మర్శించారు. నోటీసులను నిరసిస్తూ బుధవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద నిర్వహించిన మహాధర్నాలో కవి త మాట్లాడుతూ కేసీఆర్ ఏం తప్పు చేశారని నోటీసులు ఇచ్చారని ప్రశ్నించారు. ఆయనకు ఇచ్చారంటే మొత్తం తెలంగాణకు ఇచ్చినట్లే అని పేర్కొన్నారు. తెలంగాణ భూములకు నీళ్లు ఇవ్వడమే కేసీఆర్ చేసిన తప్పా అని నిలదీశారు. తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్లు, కాంట్రాక్టర్ల కో సమే పని చేస్తోందని కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ కు నోటీసులు ఇచ్చిన కమిషన్ ఈ ప్రాజెక్టు కోసం 90 శాతం పంప్ హౌస్ లు క ట్టిన మెఘా కృష్ణారెడ్డికి ఎందుకు నోటీసులు ఇవ్వలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్ర శ్నించారు. కేవలం కుట్రపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.

కేసీఆర్ ఏం తప్పు చేశారని ఆయనకు నోటీసులు ఇచ్చారని నీళ్లు తీసుకురావడం ఆయన చేసిన తప్పా? తెలంగాణను అ భివృద్ధి పథంలో నడిపించడం తప్పా అని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం మూడు బ్యారేజీలేనా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం వేసిన కమిషన్ కాళేశ్వరం కమిషన్ కాదని అది కాంగ్రెస్ కమిషన్ అని ఆరోపించారు. కేసీఆర్ కాబట్టి కాళేశ్వరం లాంటి మల్టీలెవల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఆలోచన చేశారని అదే కాంగ్రెస్ ఇటువంటి ప్రాజెక్టును ఏనాడైనా ఆలోచన చేసిందా అని ప్రశ్నించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టులో తెలంగాణకు కేవలం 16 టీఎంసీలు మాత్రమే వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తే దాన్ని కేసీఆర్ మార్చి 141 టీఎంసీలకు పెంచారని చెప్పారు. కాళేశ్వరంతో కేసీఆర్ కు పేరు వస్తుందని ఆయన్ను బద్నాం చేయడానికి కుట్ర చేస్తోందన్నారు. నీళ్లిచ్చిన కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అంటే ఇది నిజంగా సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులారా కబర్దార్ అని హెచ్చరించారు. గోదావరి నుంచి 200 టీఎంసీల నీళ్లను బనకచర్ల ప్రాజెక్టుకు ఎత్తుకుపోతానని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కాలర్ ఎగరేసి చెబుతుంటే దీన్ని అడ్డుకునేలా లేఖ రాయడానికి సీఎం రేవంత్ రెడ్డికి ఎందుకు ధైర్యం రావడం లేదని ప్రశ్నించారు.

**జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యత ఈటల తీసుకోవాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం మేడిగడ్డకు చిన్న చిన్న మరమ్మతులు కూడా చేయట్లేదు. తెలంగాణ నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే సీఎం రేవంత్‌రెడ్డి స్పందించట్లేదు. గోదావరి–పెన్నా అనుసంధానం పేరిట నీళ్ల తరలింపును అడ్డుకోవాలి. బీజేపీ లో ఉన్న తెలంగాణ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లాడకపోవడం శోచనీయం అన్నారు. గోదావరి–బనకచర్లను ఆపే బాధ్యతను ఆయన తీసుకోవాలి. కాళేశ్వరానికి జాతీయ హోదా తీసుకొచ్చే బాధ్యతను కూడా ఈటల తీసుకోవాలని కవిత అన్నారు. అఫెక్స్ కౌన్సిల్ మీటింగ్ పెట్టమని ఎందుకు అడగడం లేదన్నారు.

బనకచర్లను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు. తుపాకుల గూడెం వద్దే లింకేజ్ పాయింట్ ఉండాలని తక్షణమే కేంద్ర ప్రభుత్వానికి రేవంత్ రెడ్డి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు ద్రోహం చేస్తుంటే బీజేపీ మౌనంగా ఉందన్నారు. చంద్రబాబుపై ఆధారపడే కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని అందువల్లే చంద్రబాబు తెలంగాణ జల దోపిడి చేస్తున్నా కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఒక్క మాట మాట్లాడటం లేదన్నారు.

బీజేపీలో ఈటల రాజేందర్ అన్న ఒక్కరే తెలంగాణ బిడ్డ ఉన్నారు. ఆయన సైతం మాట్లాడం లేదన్నారు. పదవుల కోసం పెదవులు మూసుకున్నారన్న అపవాదు ఈటల అన్న తెచ్చుకోవద్దన్నారు. గోదావరి, పెన్నా లింకేజ్ పాయింట్ తుపాకుల గూడెం వద్దనుంచే ఉండేలా ఈటల రాజేందర్ ప్రత్యేక బాధ్యతలు తీసుకోవాలన్నారు. తెలంగాణకు నీళ్ల విషయంలో జరుగుతున్న అన్యాయం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ చర్యలు తీసుకోకపోతే తెలంగాణ జాగృతి తరపున కార్యాచరణ తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా కవిత తన స్పీచ్ ను కాసేపు ఉర్దూలో కొనసాగించడం ఆసక్తిగా మారింది. ఎల్కతుర్తి సభలో ఉర్దూలో కేసీఆర్ మాట్లాడకపోవడాన్ని, బీజేపీపై విమర్శలు చేయకపోవడాన్ని కవిత తన లేఖలో కీలకంగా పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ మీటింగ్ లో కవిత ఉర్దూలో మాట్లాడటంతో పాటు బీజేపీపై విమర్శలు గుప్పించారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా తెలంగాణకు 8 రూపాయలు నిధులు తేలేకపోయారని ఆమె విమర్శలు సంధించారు.

కాగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎవరూ ఈ ధర్నాకు హాజరు కాకపోవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, ఉపాధ్యక్షులు దాస్యం విజయభాస్కర్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ రావు, యువజన రాష్ట్ర అధ్యక్షులు సంపత్ గౌడ్, మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు మరిపెల్లి మాధవి, విద్యార్థి రాష్ట్ర అధ్యక్షుడు రాము యాదవ్, జాగృతి నాయకులు అప్పాల నరేందర్ యాదవ్, జాగృతి ఇటలి అధ్యక్షుడు తానింకి కిషోర్ యాదవ్, పబ్బోజు విజేందర్, ఈగ సంతోష్, అర్చన సేనాపతి, మాడ హరీశ్ రెడ్డి, లలిత యాదవ్, పరకాల మనోజ్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, యూపీఎఫ్ కన్వీనర్ బొల్లా శివశంకర్, కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, యూపీఎఫ్ కో కన్వీనర్లు ఆర్ వి మహేందర్, కోల శ్రీనివాస్, నరహరి, విజయేంద్ర సాగర్, ఏల్చల దత్తాత్రేయ, గొరిగే నరసింహ, టి నరేష్ కుమార్, డి కుమార స్వామి, కే ప్రవీణ్, రాచమల్ల బాలకృష్ణ, మురళి కృష్ణ, సల్వా చారి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత

భట్టి విక్రమార్క ఉద్యోగ సంఘాలకు వివరించారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో అధికారుల నివేదికతో పాటు నేరుగా ఉద్యోగ సంఘాలతో చర్చించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములు గా ప్రజా ప్రభుత్వం భావిస్తుందని తెలిపారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నిటితో పాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే క్యాబినెట్ సమావేశానికి ముందు ఉద్యోగ సంఘాలతో సమావేశమైనట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

గత పది సంవత్సరాల పాలనతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి అయినప్పటికీ ఉద్యోగులకు సాధ్యమైనంత మేరకు మేలు చేయాలి, వారి సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనలో భాగంగానే మా ప్రభుత్వం రాగానే మొదటి తారీకు నే జీతాలు చెల్లిస్తుందని, గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూనే, కొత్త పథకాలు పెద్ద సంఖ్యలో తీసుకువచ్చాం, విజయవంతంగా అమలు చేస్తున్నాం వీటికి తోడు ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలన్న తపనలో ప్రజా ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. వనరులు సమకూర్చుకొని ప్రజలపై అదనంగా ఒక్క రూపాయి భారం పడకుండా ముందుకు పోతున్నాం అదే నేపథ్యంలో ఉద్యోగుల సంక్షేమం కోసం ఆర్థికపరమైన కసరత్తు చేస్తున్నాం ఈ కసరత్తు విజయవంతం కావాలని మనసున్న ప్రభుత్వం కోరుకుంటుందని వివరించారు. ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతోనే పలుమార్లు సమావేశాలు నిర్వహించామని వివరించారు. ప్రభుత్వ ఆదాయానికి మరియు ఖర్చుకు చేయాల్సిన పనులను బేరీజు వేసుకొని ఆర్థిక భారం ఉన్నప్పటికీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎం రేవంత్ రెడ్డి బలంగా ఉన్నారని డిప్యూటీ సీఎం ఉద్యోగ సంఘాలకు భరోసా ఇచ్చారు. ఉద్యోగుల కుటుంబాల్లో పెళ్లిళ్లు, ఆసుపత్రుల ఖర్చులకు సంబంధించిన సమస్యలపై క్యాబినెట్ సహచరులం అంతర్గతంగా పలుమార్లు చర్చించుకున్నామని ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలన్న అంశంపై ఎవరికీ భిన్నాభిప్రాయం లేదని తెలిపారు. గురువారం క్యాబినెట్ సమావేశం నేపథ్యంలో ఉద్యోగ సంఘాల సమస్యలపై ఏర్పాటు చేసిన అధికారుల త్రీ మెన్ కమిటీ, ఆర్థిక శాఖ, ఇతర అధికారులతో చర్చించి ఒక నివేదిక రూపొందించి క్యాబినెట్ కు నివేదిస్తాం, పరిష్కారం కనుగొంటామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఉద్యోగ సంఘాల నేతలకు వివరించారు. ఈ సమావేశం లో అధికారులు నవీన్ మిట్టల్, లోకేష్ కుమార్, కృష్ణభాస్కర్, సందీప్ కుమార్ సుల్తానియా, మహేష్ దత్ ఎక్కా తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ ఘటనపై సర్కార్ సీరియస్




హైదరాబాద్ : ఎర్రగడ్డలో ని మానసిక ఆరోగ్య కేంద్రంలో కలుషితాహా రం ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అ యింది. ఆసుపత్రిలో ఆహార పదార్థాల సరఫ రా కాంట్రాక్టర్ జైపాల్‌రెడ్డిని తొలగిస్తూ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆదేశాలు జారీ చేశా రు. ఘటనపై ఆగ్ర హం వ్యక్తం చేసిన ప్రభు త్వం ఆర్ఎంవో డాక్టర్ పద్మజను సస్పెండ్ చే సింది. కలుషిత ఆహారం ఘటనలో ఒక రోగి మృతి చెందగా, 92 మంది అస్వస్థతకు గురయ్యారు. వారిలో 18 మందిని మెరుగైన వై ద్యం కోసం ఒయు ఆసుపత్రికి తరలించారు. డిశ్చార్జి కమిటీ (డీసీ) వార్డులో ఉం టున్న భూపాలపల్లికి చెందిన కరణ్ (30) అనే వ్యక్తి తీవ్ర అస్వస్థతతో మంగళవారం ఉదయం చనిపోవడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. ఉస్మానియా నుంచి ప్రత్యేక బృందాన్ని ర ప్పించి పర్యవేక్షిస్తున్నారు. మిగిలిన బాధితు ల పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సోమవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ప్రత్యేకంగా చక్కెర పరమాన్నం చేశారు. దీంతోపాటు అన్నం, కూర, అరటి పండ్లు, గుడ్లను రోగులకు వడ్డించారు. సాయంత్రం డీసీ వార్డు, కోర్టు వార్డుల్లో మొత్తం 71 మంది రోగులకు వాంతులు, విరేచనాలు కావడంతో వైద్యాధికారులు వారికి చికిత్స అందించారు. డీసీ వార్డులో ఉన్న కరణ్ జ్వరం, ఇతర సమస్యలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఎర్రగడ్డ ఆసుపత్రిలో నల్లా నీటిని ఆర్వో ప్లాంట్లకు పంపి వాటి ద్వారా రోగులకు సరఫరా చేస్తున్నారు. స్టీలు బిందెల్లో పట్టిన ఆ నీటిని రోగులు గ్లాసులతో ముంచుకుని తాగుతుంటారని అధికారులు తెలిపారు. ఇలా తాగునీరు కలుషితమైందా అనే కోణంలోనూ పరిశీలిస్తున్నారు. ఈ సంఘటనకు కారణాలు తెలుసుకునేందుకు నమూనాలను పరీక్షలకు పంపామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిత చెప్పారు.

**బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం : మంత్రి దామోదర్ రాజనర్సింహ**

హైదరాబాదులోని ఎర్రగడ్డ మానసిక ఆరోగ్య కేంద్రంలో అస్వస్థతకు గురైన బాధితులను రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ పరామర్శించారు. జరిగిన సంఘటన పై మంత్రి విచారం వ్యక్తం చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. ఆసుపత్రి డైట్ కాంట్రాక్టర్ ను తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. బాధితులకు మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నామన్నారు. అస్వస్థతకు గురైన వారందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

**ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు : హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్**

ఎర్రగడ్డ మానసిక ఆసుపత్రిలో కలుషిత ఆహార ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పర్యవేక్షణలో ఉన్నతాధికారులతో విచారణ జరిపించడం జరిగిందని, ఘటనకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఫుడ్ కాంట్రాక్టును రద్దు చేయడం జరిగిందని, ఘటనకు బాధ్యులైన అధికారి పై చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారు వైద్యులతో మాట్లాడుతూ పర్యవేక్షిస్తున్నారు.

అస్వస్థకు గురైన వారికి నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని, ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నామని తెలిపారు.

**ఫుడ్ పాయిజన్ ఘటన బాధాకరం : ఎంపీ అనిల్ కుమార్ యాదవ్**

ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో ఫుడ్ పాయిజన్ ఘటన బాధాకరమని, ఒక రోగి మృతి చెందడం దురదృష్టకరమని ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ అన్నారు.

బుధవారం హాస్పిటల్‌కి వెళ్లి బాధితులను పరామర్శించారు. సూపరింటెండెంట్‌ని కలిసి రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే రోగులకు అందిస్తున్న భోజనాన్ని, వంటశాలను తనిఖీ చేశారు. ఫుడ్ పాయిజన్‌కు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# విజయోత్సవంలో అపశ్రుతి




స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టీమ్ డేవిడ్, దినేశ్ కార్తీక్‌కు ఆయన పుష్పగుచ్ఛాలు అందించి బెంగళూరుకు స్వాగతం పలికారు. క్రికెట్ ఎరుపు రంగు ఆర్‌సిబి జెండాలు పట్టుకుని తరలివ చ్చారు. దీనితో విధాన్ సౌథ పరిసర ప్రాంతం అంతా ఎరుపు రంగుతో నిండింది. క్రికెట్ హీరోలను చూసేందుకు జనం గేట్లు, చెట్లు ఎక్కడంతో ఏం జరుగుతుందో తెలియని స్థితి ఏర్పడింది. గేట్ 2 నుంచి జనం లోపలికి వెళ్లడానికి యత్నించిన చేష్టలతో తొక్కిసలాట జరిగింది. మంగళవారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఈ ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌ను 7 విరుటకల తేడాతో ఓడించి కాలరేగరేసింది. ఆర్సీబీ ఈ విజయం సాధించడంతో మంగళవారం రాత్రి అంతా బెంగళూరులో సందడే సందడి వాతావరణం నెలకొంది. హోటల్స్‌లో వీధులలో సంబరాలు మిన్నంటాయి. కాగా బౌరింగ్ ఆస్పత్రిలో ఏడుగురు, వైదేహి ఆస్పత్రిలో నలుగురు మృతి చెందినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

**ప్రధాని దిగ్భ్రాంతి...** చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలియజేసిన ప్రధాని మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాదు ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల పరిహారం చెల్లిస్తామని ప్రకటించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం.. తొక్కిసలాట ఘటనపై కిషన్ రెడ్డి

బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ఆర్సిబి విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు.

ఈ ఘటనపై స్పందించిన కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు చేయకపోవడం దారుణమన్నారు. అభిమానులను నియంత్రించలేక పోయామని ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ సిఎం ప్రకటించడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన విమర్శలు చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నానని.. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కిషన్ రెడ్డి అన్నారు.

# టైగర్ జోన్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ

- టైగర్ కన్జర్వేషన్‌గా కొమురం భీం, కాగజ్‌నగర్
- జీవో నెంబర్ 49 రిలీజ్ చేసిన ప్రభుత్వం
- అడవుల్లోకి వెళ్లడానికి ప్రజలకు ఇక ఆంక్షలు
- మూడు రాష్ట్రాల సరిహద్దులకు టైగర్ రిజర్వ్ విస్తరణ

**ఆదిలాబాద్ :** పెద్ద పులుల మనుగడ, సంరక్షణకు అనేక సవాళ్లు ఎదురవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం కొమరం భీం, ఆసిఫాబాద్ డివిజన్లను టైగర్ కన్జర్వేషన్ జోన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల ఆవాసంగా ఉన్న ప్రధానమైన పెద్ద పులుల కారిడార్ ను కన్జర్వేషన్ రిజర్వుగా గుర్తిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 49 జారీ చేసింది. కొమరం భీం జిల్లాలోని ఈ రెండు అటవీ డివిజన్ లు ఇప్పటివరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ పరిధిలోనే కొనసాగుతోంది. తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లోని కొమరం భీమ్ జిల్లాలోని ఈ రెండు డివిజన్ల అటవీ విస్తీర్ణం పరిధి 1,49,288.88 హెక్టార్లుగా విస్తరించి ఉంది. కొత్తగా ప్రభుత్వం ఆమోదించిన కన్జర్వేషన్ రిజర్వ్ అటవీ ప్రాంతం 1492.88 చదరపు హెక్టార్ల పరిధి గా విస్తరించింది. 78 రిజర్వ్ ఫారెస్ట్ బ్లాకు లుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

**పెద్ద పులుల ఆవాసానికి అనువైన స్థలంగా**

పెద్దపులుల ఆవాసానికి అనువైన కాగజ్ నగర్ డివిజన్ లోని కదంబ, బెజ్జూర్, గార్లపెట్ ముఖ్యమైన కేంద్రాలుగా గుర్తించారు. కన్జర్వేషన్ రిజర్వ్ గా ప్రభుత్వం గుర్తించడంతో ఆసిఫాబాద్ డివిజన్ లోని ఆసిఫాబాద్, తీర్యాని, రెబ్బెన, కెరమెరి అటవీ రేంజ్ పరిధి, కాగజ్ నగర్ డివిజన్ లోని కాగజ్ నగర్, సిర్పూర్ టి, బెజ్జూర్, పెంచికల్పేట్, కార్జెల్లి రేంజ్ పరిధిలో పులులు వన్యప్రాణుల సంరక్షణకు ఇక పకడ్బందీ చర్యలు చేపట్టనున్నారు.

**మూడు రాష్ట్రాల సరిహద్దులకు టైగర్ రిజర్వ్ విస్తరణ**

కొమురం భీం జిల్లాలోని రెండు డివిజన్ లు టైగర్ రిజర్వు కన్జర్వేషన్ పరిధిలోకి రావడంతో మహారాష్ట్ర చంద్రపూర్ జిల్లాలోని తడోబా, అందేరి, ఇంద్రావతి, ఛత్తీస్‌గఢ్ టైగర్ జోన్ కారిడార్ మరింత వైశాల్యంతో విస్తరించనుంది. మూడు రాష్ట్రాల సరిహద్దులను అనుసంధానం చేస్తూ పెద్దపులలో సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.

**ఏజెన్సీలో ఆంక్షలు కఠినతరం**

ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలో ఇప్పటికే ఆంక్షలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తుండగా, కొమురం భీం టైగర్ కన్జర్వేషన్ ఏర్పాటు వల్ల వందలాది పల్లెల్లో, అటవీ శివారు గూడెల్లో భయభ్రాంతులకు గురవుతున్నారు. అడవుల్లోకి వెళ్లకుండా నిషేధిస్తూ అటవీశాఖ ఆంక్షలు విధించే అవకాశం ఏర్పడింది. పంటచేలకు, వంట సరుకు కోసం అడవికి వెళ్లాలన్నా అధికారుల అనుమతి తప్పనిసరిగా మారింది. పంట చేనుకు కంచె వేసినా, పూరిగుడిసెకు పొరక తెచ్చినా ఇబ్బందులు తప్పవని ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికే వన్యప్రాణులను హత మారుస్తున్నారని, పంట చేనుకు కంచి ఏర్పాటు చేస్తున్నారని, పోడు భూముల్లో సాగు చేస్తున్నారని అటవీ సిబ్బంది.

వేధింపులకు గురి చేయడమే గాక కేసులు నమోదు చేస్తున్నట్టు ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల పరిధిలో మానవ రాకపోకలు, సంబంధాలపై ఆంక్షలు విధించి గ్రామాలను కూడా తరలించే అవకాశం లేకపోలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం వన్యప్రాణుల భద్రత సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన కన్జర్వేషన్ రిజర్వ్ ఉత్తర్వులను విరమించుకోవాలని, అటవీ ప్రాంత ప్రజలపై ఆంక్షలు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఊహించని రీతిలో జనం వచ్చారు: సిఎం సిద్ధరామయ్య

ఊహించిన దానికన్నా ఎన్నోరెట్ల మంది జనం రావడం వల్లనే తొక్కిసలాట ఘటన చోటు చేసుకుందని ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య మీడియా సమావేశంలో చెప్పారు. స్టేడియం కెపాసిటీ 35 వేలు కాగా 2 3లక్షల మంది జనం తమ అభిమాన క్రికెట్ జట్టు విజయోత్సవంలో పాల్గొనడానికి స్టేడియం వద్దకు చేరుకున్నారని ఆయన చెప్పారు. తొక్కిసలాటలో 11 మంది చనిపోయారని, మరో 33మంది తీవ్రంగా గాయపడ్డారని ముఖ్యమంత్రి చెప్పారు. 'ఇది చాలా తీవ్రమైన దుర్ఘటన. దాదాపు 14 మంది ఔట్‌పేషంట్లుగా చికిత్స తీసుకున్నారు. నేను బౌరింగ్ ఆస్పత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించాను. ఇలాంటి ఘటన ఇంతకు ముందు ఎన్నడూ జరగలేదు.ఘటనపై ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది' అని ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో చేసిన ప్రకటనలో తెలిపారు. 'జనం ఊహించినదానికన్నా ఎన్నో రెట్లు ఎక్కువ మంది వచ్చారు. విధాన సౌధ ముందు దాదాపు లక్ష మంది జనం చేరారు. అయితే అక్కడ ఎలాంటి ఘటనా చోటు చేసుకోలేదు. అయితే చిన్నస్వామి స్టేడియం వద్దనే మరణాలు సంభవించాయి. కర్నాటక క్రికెట్ అసోసియేషన్ కానీ, ప్రభుత్వం కానీ ఎవరు కూడా ఇంత మంది జనం వస్తారని భావించలేదు. స్టేడియంలో 35 వేల సీటింగ్ కెపాసిటీ ఉంది. అంతకంటే కాస్త ఎక్కువ మంది వస్తారని మేము అనుకున్నాం.


ఈరోజు తెలంగాణ
ప్రజల ఆయుధం..
గురువారం 05 జూన్ 2025

## విద్యుత్ షాక్ తో మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్. ఈరోజు తెలంగాణ. జూన్ 4** రాజేంద్రనగర్ సబ్ డివిజన్ పరిధిలో విద్యుత్ షాక్ తో గత సంవత్సరంలో మాలే తిమ్మారెడ్డి మరణించడం జరిగింది. తిమ్మారెడ్డి స్వస్థలం మునిమోడం గ్రామం అన్వాడ మండలం, మహబూబ్ నగర్ జిల్లా నుండి బతుకుదెరువు కోసం వెంకటేశ్వరనగర్, గంధంగూడ, గండిపేట్ మండలం, రంగారెడ్డి జిల్లాకు బతుకుదెరువు కోసం వలస రావడం జరిగింది. గత సంవత్సరం 7/6/2024 నాడు కూలి పనికి వెళ్లగా విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగింది. అతనికి భార్య మాలే సుశీల ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఈరోజు ప్రభుత్వ నుండి 4 లక్షల 50 వేల రూపాయలు రాజేంద్రనగర్ సబ్ డివిజన్ ఏ డి ఈ సత్యనారాయణ గారితో కలసి వనంపల్లి జైపాల్ రెడ్డి బాండు ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చెయ్యాలి హయత్ నగర్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్



**హయత్ నగర్ జూన్ 4ఈరోజు తెలంగాణ ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** గోవధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని హయత్ నగర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు నేడు హయత్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (%జ×%) నాగరాజ్ గౌడ్ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ పాల్గొని ఆయన మాట్లాడుతూ, బక్రీద్ పండగ సందర్భంగా ఎక్కడ కూడా గోవధ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, హయత్ నగర్ డివిజన్ నగర్ నగర శివారులో వల్ల గతం లో అక్రమంగా తరలిస్తున్న చాలా గోవులను పట్టుకొని పోలీస్ శాఖ వారికి అప్పగించడం జరిగిందని, నగరంలో ప్రవేశించడానికి ప్రముఖ మార్గం కావడంతో డివిజన్ శివారులో ప్రత్యేకమైన చెక్ పోస్టు ఏర్పాటు చేసి గోవుల తరలింపును అడ్డుకొని, ఎక్కడ కూడా గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలని సీఐ ని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ ,నాయకులు ఎర్రవెలి సత్యనారాయణ, వస్పరి వెంకటేష్ , పిట్టల మహేష్ , నవీన్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజాపూర్ రోడ్ లో లో నిత్యం ప్రమాదాలు




**హయత్‌నగర్: జూన్ 4 ఈ రోజు తెలంగాణ ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** హయత్ నగర్ నుంచి ఇంజాపూర్‌కు వెళ్లే రోడ్డులో రైట్ సైడ్ ఉన్న రైస్ మిల్లు నుంచి జైస్వాల్ ఫర్నిచర్ మార్గంలో రోడ్డు వంపు ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి ప్రమాదాలను నివారించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని వాహనదారులు, స్థానిక కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## అబ్దుల్లాపూర్ మెట్ సీపీఐ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో రావి నారాయణ రెడ్డి 118 వ జయంతి వేడుకలు




**అబ్దుల్లాపూర్ మెట్: జూన్ 4 ఈరోజు తెలంగాణ ప్రతినిధి మిమిక్రీ యాకన్న:**అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ – 3 లో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ రావినారాయణరెడ్డి 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి ,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి , రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వందల ఎకరాల భూమిని రైతులకు పంచిన ఉదారవాది,అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు, సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, సైదులు ముదిరాజ్, గోపి, నవనీత ,వీరేష్ పాల్గొన్నారు .

# సనాతన ధర్మాన్ని సమర్థించే వారెవరయినా ,పవన్ కళ్యాణ్ తో సహా శిక్షించాలి.

**సనాతన ధర్మం క్రూరమైనది. అరాచకమైనది.**

**సనాతన ధర్మంలో విడాకులే లేనప్పుడు... పవన్ కళ్యాణ్ ఎలా విడాకులు తీసుకున్నాడు.**

**సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ.**



**హైదరాబాద్ ఈరోజు తెలంగాణ జూన్ 4** పవన్కళ్యాణ్ మూడు పెండ్లిళ్లు ను గురుంచి గతంలో నేనెపుడు మాట్లాడలేదని , సనాతనధర్మాన్ని పవన్ కళ్యాణ్ నెత్తికెక్కుచుకున్నాకే , అరాచకమైన క్రూరమైన సనాతన ధర్మాన్ని పాటించేవారిని పవన్ కళ్యాణ్ తో సహా సమర్థించే ప్రతి ఒక్కరిని శిక్షించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. సనాతన ధర్మాన్ని విమర్శించే వారిపై పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలంటున్నారు, కానీ ఆ ధర్మాన్ని సమర్థించే వారిని శిక్షించాలని అని అన్నారు. సనాతన ధర్మము గురించి పవన్ కళ్యాణ్ మాట్లాడిన తర్వాత వాక్యాలు చేసిన మాట వాస్తవమేనని, సనాతన ధర్మంలో విడాకులు ఉంటాయా అని ప్రశ్నించానని అన్నారు. " వాచస్పతి శ్రీ గరికపాటి నర్సింహారావు గారినడగండి , సనాతధర్మాన్ని గురుంచి ఏమిచెబుతారో" .సనాతన ధర్మంలో ఒకసారి పెళ్లయిన తర్వాత భర్త ఎంత వేధించినా, ఎంత వెదవ పనులు చేసినా అతనితోనే కాపురం చేయాలని, చివరికి భర్త చనిపోతే అదే చితిమంటలో భార్యను కూడా తగలబెడతారనేది సారాంశమని నారాయణ అన్నారు. సనాతన ధర్మంలో విడాకులే లేనప్పుడు పవన్ కళ్యాణ్ విడాకులు ఎలా ఇచ్చారని ఆయన పునరుద్ఘాటించారు. సెక్యులరిజాన్ని నాశనం చేసే ఈ సనాతన ధర్మాన్ని పాటించేవారిని శిక్షించాలని, విమర్శించే వారిని కాదని నారాయణ తెలిపారు.

# రావి నారాయణరెడ్డి కమ్యూనిస్టు నాయకుడే కాదని మానవత్వం మూర్తిభవించిన గొప్ప గాంధేయవాది

**- మాజీ హోమ్ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.జానారెడ్డి**



**హైదరాబాద్. ఈరోజు తెలంగాణ. జూన్ 4**తెలంగణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా నిరంకుశ నిజాంను గజ గజ వణికించి, రాచరిక పాలనకు చరమ గీతం పాడిన గొప్ప కమ్యూనిస్టు యోధుడు రావి నారాయణరెడ్డి అని పలువురు కొనియాడారు. హైదరాబాద్ నగరంలో ఆ మహా నాయకుడిని విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు ఎల్‌బినగర్ ప్రాంతం నిర్మిస్తున్న కొత్త ఆసుపత్రికి రావి నారాయణరెడ్డి పేరు పెట్టి సముచిత గౌరవం కల్పించాలని ప్రభుత్వానికి విజప్తి చేశారు. అదేవిధంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చి ఈ ఉద్యమంలో ఆశువులు బాసిన అమరులపేర మ్యూజియం ఏర్పాటు చేసి వారి చిత్ర పటాలను అందులో పొందపర్చాలని కోరారు. తెలంగాణ అమరవీరుల సార్మక ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారధి, స్వాతంత్ర సమర యోధులు పద్మ విభూషణ్ రావినారాయణరెడ్డి 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం హైదరాబాద్‌లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో ట్రస్ట్ కార్యదర్శి కందిమళ్ల ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అతిథులుగా మాజీ హోమ్ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.జానారెడ్డి, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి, సిపిఐ జాతీయకార్యదర్శి డాక్టర్‌కె.నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎంఎల్‌సి ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపి బి.వినోద్‌కుమార్, ట్రస్ట్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ట్రస్టు సభ్యులు సిసిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, బొమ్మగాని ప్రభాకర్, రావి ప్రతిభ, ట్రస్ట్ కోశాధికారి ఉజ్జని రత్నాకర్ రావులు పాల్గొన్నారు. ముందు అతిథులు రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సమావేశాన్ని ఉద్దేశించి జానారెడ్డి మాట్లాడుతూ రావి నారాయణరెడ్డి కమ్యూనిస్టు నాయకుడే కాదని మానవత్వం మూర్తిభవించిన గొప్ప గాంధేయవాది కూడా అని అన్నారు. రావి నారాయణ రెడ్డి దున్నేవాడేకి భూమి అని నినాదం ఇవ్వడమే కాదు, తనకున్న 500 ఎకరాల భూమి పేదలకు పంచడం ద్వారా భూదాన ఉద్యమానికే స్ఫూర్తి ప్రదాతగా ఆయన నిలిచరన్నారు. మలుచుకుని రావి నారాయణ రెడ్డి అశయాలను పార్టీ శ్రేణులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మలుచుకుని పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. రావి నారాయణరెడ్డి రజకార్లకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్కన నిలబడి సాయుధ పోరాటం ఆధ్యుడిగా ఉద్యమం సాగించిన ఆయన సహాసాన్ని కేవలం నల్లగొండ జిల్లా మాత్రమే కాదు దేశం మొత్తం మరిచిపోదన్నారు. యువతకు అవకాశం కల్పించాలని తద్వారానే పార్టీ మరింత బలోపేతం అవుతుందనిభావించి 60 ఏళ్లకే ప్రత్యేక్ష రాజకీయలను నుంచి నిష్క్రమించారని, కొంత ఆలస్యమైనా ఆయన సూర్తితోనే తానుకూడ ప్రత్యేక్ష రాజకీయాలను నుంచి తప్పుకున్నానని జానారెడ్డి తెలిపారు. నారాయణ మాట్లాడుతూ నాడు తెలంగాణ రైతాంగ పోరాటంతో కమ్యూనిస్టులు నిజాం రాజు పీచం అణిచి తరమి వేస్తున్న చివరి క్షణంలో దీనిని అదునుగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం పోలీసు యాక్షన్ పేరుతో స్వాధీనం చేసుకుందే తప్ప ఆ విజయం కమ్యూనిస్టులదేనన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు తల కిందుల తపస్సు చేసినా కమ్యూనిజాన్ని ఆపలేరన్నారు. మావోయిస్టులను భౌతికంగా నిర్మూలించగలరోమో గాని సిద్ధంతాన్ని ఆపడం వారి తరం కాదన్నారు. ఎంతో ముందు చూపు ఉన్న రావి నారాయణరెడ్డి 90 ఏళ్ల క్రిత్రమే దళితులకే పాఠశాలలు ఏర్పాటు చేసి ఊరి బయట ఉన్న దళితులను ఊరి లోపలికి తెస్తే నేటి బిజెపి ప్రభుత్వం వారిని తిరిగి ఊరి బయటకు పంపిస్తూ నయా సన్మాత ధర్మం అంటున్నారని పేర్కొన్నారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలన్ని తిరిగి ఏకం కావాలని మరోసారి కోరారు. నాటి కమ్యూనిస్టుల నాయకులు అందించిన వారసత్వాన్ని అందిపుచ్చుకుని వారి అడుగు జాడల్లో నడిస్తుండడంతోనే కమ్యూనిస్టు పార్టీ 100ఏళుగ్గా సజీవంగా ఉందన్నారు. అయితే కమ్యూనిస్టుల చీలిపోవడంతో సిపిఐగా అనుకున్న లక్ష్యాన్ని సాధించకలేకపోతున్నామన్నారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రభావంతోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగ్గామన్నారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చాల తెలివైనవాడని కమ్యూనిస్టులను గౌరవించరు కాని, ఆయనకు అవసరం వచ్చినప్పుడు మాత్రం కమ్యూనిజాన్ని మాత్రం హైజాక్ చేస్తారన్నారు. కమ్యూనిస్టులను అణిచివేయడంలో అన్ని పార్టీలు ఎవరీ పాత్ర వారు పోషించారు. గొప్ప మానవతా వాది, విశ్లేషకుడైన రావి నారాయణరెడ్డి జరుగుతున్న పరిణామాలను గమనంలోకి తీసుకుని సాయుధ పోరాటం విరమణకు పిలునిచ్చారన్నారు. ఈ గొప్ప నాయకుడి విగ్రహం ఏర్పాటు చేయడంతోపాటు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల మ్యూజియం ఏర్పాటు చేయాలని కూనంనేని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ ఏక కాలంలో సామాజిక, ఆర్థిక సమానత్వం, రాజకీయస్వేచ్ఛ కోసం సాగించిన సాయుధ పోరాటం వల్ల నిజాం గద్దే దిగినప్పటికీ ఆ తర్వాత మాత్రం జరిగిన పరిణామాలు ఆశించినట్లు ముందుకు సాగలేదన్నారు. సాయుధ పోరాట విమరణ తర్వాత రావినారాయణ రెడ్డి ప్రభుత్వతో చర్చలు జరిపి సామాజిక, ఆర్థిక మార్పులకు పూనుకోవాలని ఆయన చేసిన ప్రతిపాదన ముందుకు సాగి ఉంటే ఈ రోజు పరిస్థితులు ఏలా ఉండేవనేది ఊహాకు అందని విషయమని పేర్కొన్నారు.ఒకవేళా చర్చల ద్వారా హైదరాబాద్ విలీన జరిగి ఉంటే ఇంకో విధంగానైన ఉండేంది కాని,అటు ఇటు కాకుండా ఒక వక్రగతిలోనే హైదరాబాద్ విలీనం జరిగింది. దాని వల్ల జరిగిన పరిమాణాలు ఆ తర్వాత సమాజంపై కూడ చాల ప్రభావం చూపాయని తెలిపారు. తెలంగాణలో ఏ ఉద్యమం జరిగిన ఏక కాలంలో సామాజిక, ఆర్థిక , రాజకీయ సమానత్వాన్ని కోరుకున్నాయి.అవే ప్రజాస్వామ్యానికి పరిపుష్టత చేకూర్చగలుతాయన్నారు. ఆలాంటి ఉద్యమాలను నడిపి నాయకులు చరిత్ర అందరికి తెలియాల్సిన అవసరముందని ఇందకు వారి చరిత్రతో కూడిన చిన్న చిన్న పుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు.అదేవిధంగా సినిమా హీరో , హీరోయిన్ల బయో పిక్ వస్తున్నాయని, రావి నారాయణరెడ్డి లాంటి మహాయోధుల బయో ఫిక్‌లు రావాల్సిన అవసరముందని తద్వారా యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారధి రావి నారయణ రెడ్డి సూర్పితోనే ఆయన పేరు మీద ఉన్న ఇదే ఆడిటోరియం నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమానికి అంకురార్పణ జరగడమే కాకుండా ఆ లక్ష్యాన్ని సాధించామని చెప్పారు. సమాజం ముందుకు వెళ్లే సందర్భంలో అనేక మార్పులు సహాజమని, పరిస్థితులకు అనుకూలంగా శాస్త్రీయ దృకత్పదంతో ముందుకు సాగాలన్నారు. మతోన్మాద శక్తులు విజృభిస్తున్న ప్రస్తుత తరుణంలో 140 కోట్ల మంది జనాభా ఉంటే అందులో 75 కోట్లమంది 25 ఏళ్ల లోపు యువతే ఉన్నారని వారంతా ఏమి తెలియని వయస్సువారన్నారు. అలాంటి వారికి మార్గదర్శకం చూపడమే అది రావి నారాయణరెడ్డి లాంటి మహానాయకుల నిజమైన నివాళి అవుతుందన్నారు. సమాజ మార్పు కోసం కృషి చేసిన పెద్దల జయంతులు, వర్ధంతులు జరుపుకోవడం ద్వారా వారి భావాలను, గౌరవించుకోవడమే నూతన మార్గాలను అన్వేషించుకునేందుకు ఉపయోగపడుతుయని తెలిపారు. నిజాం కాలంలో ఆంధ్ర, తెలంగాణ అని ప్రజల మధ్య బేధాలు లేవని కాని ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాతే ఈ ప్రాంత సమాగ్రాభివృద్ధికి నోచుకోకపోవడం వల్లే వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. కాని నాడు నిజం ప్రజలను పీడించి ఆ సోమ్ముతో నిర్మించిన భవనాలను చూసి ముఖ్యమంత్రి అయిన తర్వాత కె. చంద్రశేఖరరావు నిజాం కీర్తించిన విషయాన్ని గుర్తు చేశారు. రావి నారాయణరెడ్డి 60 ఏళ్ల తర్వాత అలిగి కూర్చోలేదని, రాజకీయంగా కొత్త తరం రావాలని ప్రకటించి దానిని ఆచరించారని తెలిపారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో దేశం సాయుధ పోరాటం అసాధ్యమని, ఆత్మ విమర్శ లేని కమ్యూనిస్టు ఉద్యమం లేదని, దీనిని మావోయిస్టులు గ్రహించాలని సూచించారు. నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విరమణ సమయంలో జరిగిన నరమేధమే ఇప్పుడు కొనసాగుతోందన్నారు.దీనిపై కమ్యూనిస్టు పార్టీలు, కమ్యూనిస్టు శ్రేయోభిలాషులు, దేశ ప్రజల ప్రయోజనాన్ని కాంక్షించే వారందరూ దీనిపై ఆలోచించాలని కోరారు. ట్రస్ట్ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ఎవరూ అంగీకరించినా, అంగీకరించకపోయినా హైదరాబాద్ సంస్థానం విమోచన ఉద్యమంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన యోధనా యోధులు రావి నారాయణరెడ్డి, మగ్దూం మోయినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డిల పిలుపుతోనే తెలంగాణ ప్రజల్లో స్ఫూర్తి రగిలించి నైజంను గద్దె దించిందన్నారు.

**సురవరం సుధాకర్ రెడ్డి సందేశం :**

నిజాం నిరంకుశ కౄర పాలనను అంతమోదించేందుకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథ సారధి రావి నారాయణరెడ్డి, మగ్దూం మోహియినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డిలు ఇచ్చిన పిలుపు దవణంలా వ్యాపించి తెలంగాణ నలుమూలాల అంటుకుంది ఆనాటి చరిత్ర పోరాటం నేటి యువతరానికి ఉత్తేజం కలిగించాలి. వెట్టి చాకిరి రద్దుంది. భూ కేంద్రీకరణ బద్దలైంది. కాని పేదలకు భూమి దక్కలేదు. ఈ లక్ష్యం అసంపూర్తిగా ఉంది. దానిని సాధించేందుకు ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేద్దాం మని సురవరం సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.



## తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన:కొత్తకుర్మ శివకుమార్

**హైదరాబాద్: జూన్ 4 ఈరోజు తెలంగాణ ప్రతినిధి మిమిక్రీ యాకన్న:**తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ సభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ గడ్డం ప్రసాద్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న పాల్గొన్నారు.

# 2025, ఆగస్టు 19-22 వరకు జరిగే సీపీఐ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి

**కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే**
**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ లో రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ కమిటీ ఏర్పాటు**
**మహాసభల సందర్భంగా ఇంటింటికీ సీపీఐ ప్రచార కార్యక్రమాలు నిర్వహిద్దాం**
**- సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే, కూనంనేని సాంబశివరావు,**



**అబ్దుల్లాపూర్. ఈరోజు తెలంగాణ. జూన్ 4**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ లోని (మహారాజ గార్డెన్)లో 2025, ఆగస్టు 19-22 వరకు జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర 4వ మహాసభల సందర్భంగా షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆహ్వాన సంఘ సమావేశానికి సాంబశివరావు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సమావేశం సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్. బోస్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణకు ఆతిథ్యం ఇచ్చిన సీపీఐ మేడ్చల్ జిల్లా సమితికి వారు అభినందనలు తెలిపారు. కుత్బుల్లాపూర్ లో జరగనున్న రాష్ట్ర మహాసభలకు జాతీయ నేతలు, అన్ని జిల్లాల నుండి దాదాపు 1000 మంది పార్టీ ప్రతినిధులు హాజరై, ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై, రాజ్యాంగం కల్పించిన పౌరుల ప్రాథమిక హక్కులపై, చర్చలు జరిపి తీర్మానాల రూపంలో భవిష్యత్ పోరాటాలకు మహాసభ వేదిక కానుందన్నారు. అందుకే రాష్ట్ర మహాసభల విజయవంతానికి ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజల వద్దకు కరపత్రాలను పంచి, మహాసభల విజయవంతానికి హార్దిక, ఆర్థిక సహాయ సహకారాలు తీసుకొని, ప్రజలను భాగస్వామ్యం చేయాలని వారు పిలుపునిచ్చారు.

అదే విధంగా మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను, అమాయక గిరిజనులను హతమారుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణమే నిలిపివేయాలని, కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, సీజ్ ఫైర్ ను ప్రకటించాలని సీపీఐ డిమాండ్ చేస్తోందన్నారు.కాశ్మీర్ పహల్గాం లో దేశ పౌరులపై నలుగురు ఉగ్రవాదులు విచక్షణారహితంగా జరిపిన కాల్పుల ఘటనలో 27మందికి పైగా మరణించారని, అయితే కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఆ నలుగురు ఉగ్రవాదులను పట్టుకోకుండా చేతకాకుండా ఉన్నారని, కానీ దేశంలోని పౌరులు అమాయక ఆధీవాసీలను హహనం చేయడం అప్రజాస్వామికమన్నారు. యుద్ధాన్ని అపానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెబుతున్న మాటలు వింటే , మన దేశ ప్రధాని నరేంద్రమోదీ ట్రంప్ కు దేశాన్ని తాకట్టు పెట్టారని ఆరోపించారు. భారత దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టిన మోదీకి దేశ ప్రధానిగా కొనసాగే నైతికత లేదని వారు విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభల నిర్వహణ అంటే పార్టీ నూతనోత్సాహంకు, పార్టీ ఎదుగుదలకు తార్కాణం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు ఎండీ. యూసుఫ్, సీపీఐ మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత పీజే. చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎం. నర్సింహా, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ. సాయిలు గౌడ్,సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఈ. ఉమామహేష్, సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు యేసు రత్నం, జీ. దామోదర్ రెడ్డి, జే. లక్ష్మీ, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పి. లక్ష్మణ్, సీపీఐ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. స్వామి, హరినాధ్ రావు, ఎస్. శంకర్ రావు, శంకర్, టి. సత్య ప్రసాద్, కృష్ణ, లతో పాటు సీపీఐ మేడ్చల్ జిల్లా సమితి సభ్యులు దశరథ్, సహదేవ్, శశిదర్ రెడ్డి, సల్మాన్ బేగ్, యాదయ్య, మాధవి, శ్రీనివాస్, లొట్టి ఈశ్వర్, వెంకట్ రెడ్డి, పరమేశ్వర, నాగరాజు, రవి చంద్ర, ప్రమీల, డీజీ. నరేంద్ర ప్రసాద్, నర్సింహా రెడ్డి, అ

# ఘనంగా రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం...



**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ.జూన్ 4 (ముడికే రమేష్ యాదవ్) :**గన్నేరువరం మండలం పారువెళ్లలో గ్రామంలో రైతులకు మేలైన సాగు పద్ధతులపై అవగాహన కల్పించడంతో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని ఈ రోజు గన్నేరువరం మండలములోని పారువెల్ల రైతులకు పారువెల్ల గ్రామపంచాయతీ లో నిర్వహించడం జరిగింది. డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, గౌరవ శాసన సభ్యులు, మానకొండూర్ మాట్లాడుతూ పంట మార్పిడి పాటిస్తూ అధిక ఆదాయాన్ని పాటించాలని కోరరు.అలాగే యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు వ్యవసాయ పరిశోధన స్థానం ,శాస్త్రవేత్త మరియు అధిపతి జీ. ఉషారాణి మాట్లాడుతు రైతులందరూ యూరియా వాడకాన్ని తగ్గించి,చెట్లని పెంచి పర్యవరణని కాపాడాలని మరియు సమగ్ర నీటి యాజమాన్య పద్ధతులను పాటిస్తు అవసరం మేరకు రసాయనాలను ఉపయోగి చాలని ,రసిదుల్ని భద్రపరచాలని సూచించారు. అలాగే రాబోవు నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్త లు డాక్టర్ డి. శ్రావణి, మధుకర్ రావు తక్కువ యూరియా వాడండి సాగు ఖర్చుని తగ్గించండి, అవసరం మేరకు రసాయనాలను వినియోగించండి నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి, రశీదులను భద్రపరచండి కష్టకాలంలో నష్ట పరిహారాన్ని పొందండి, సాగు నీటిని ఆదా చేయండి భావి తరాలకు అందించండి, పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయాన్ని పొందండి, చెట్లను పెంచండి పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాలపై శాస్త్రవేత్తలు, అధికారులు రైతులకు తెలిపారు. తదుపరి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు తెలియజేశారు. జిల్లా ఉద్యానవన అధికారి శ్రీ.ఆర్.శ్రీనివాస్మట్లాడుతు ఆయిల్ పామ్, కురగయాల ని సాగు చేస్తూ అదిక లాభాలు పొందాలని సూచించారు.. జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి జీ .భాగ్యలక్ష్మి మాట్లాడుతు యూరియా వాడకన్నీ తగ్గించజాలని,పంటమార్పిడి చేస్తూ అదిక దిగుబడి సాధించాలని , సాగు నీరు నీ పోదుపు చేసుకోవలని తేలిపారు. మండల వ్యవసాయ అధికారి జె. కిరణ్మయో మాట్లాడుతూ అధికారులు మరియు శాస్త్రవేత్తల సుచనలు పాటిస్తూ, సాగు నీటిని అవసరం మేరకు వాడాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి, సురేందర్ మాట్లాడుతూ ఎరువులను అవసరం మేరకే వాడాలని సూచించారు, పచ్చిరొట్ట విత్తనాలను వేసి పూత దశలో కలియ దున్నాలని సూచించారు. పశు వైద్యాధికారి సురేందర్ రెడ్డి పశు వులకు నాన్యామైనా గడ్డి ఇవ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మనకొండూర్ శాసనశాబ్యులు జిల్లా వ్యవసాయ మరియు ఉద్యానవన అధికారి, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంననగర్ శాస్త్రవేత్తలు డాక్టర్ జి. ఉషారాణి డా. పి మధుకర్ రావు, డా. డి. శ్రావణి వ్యవసాయ అధికారి, జె. కిరణ్మయి, పశు వైద్యకారి సురేందర్ రెడ్డి , ఎఈఓ అనుష మరియు సుమారు 150 రైతులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే అవస్థలు దూరం.. ఫండ్ మేనేజ్‌మెంట్‌లో ఆ జాగ్రత్తలు మస్ట్




యాక్టివ్, పాసివ్ ఫండ్ల మధ్య ఎంపిక అనే రిస్క్ టాలరెన్స్‌పై ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్‌పై మీ అవగాహనతో పాటు ఆర్థికంగా ఎంత అస్థిరతను తట్టుకోగలరు వంటి వివిధ అంశాలపై ఫండ్స్ నిర్వహణ ఆధారపడి ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు. అయితే ప్రస్తుత అస్థిర మార్కెట్‌లో యాక్టివ్ ఫండ్ నిర్వహణ మెరుగ్గా పనిచేస్తుంది. నేటి మార్కెట్లు ఎల్లప్పుడూ ఫండమెంటల్స్ ద్వారా మాత్రమే ఉండవు. ప్రపంచ వార్తలు, సెంటిమెంట్ మార్పులు, లిక్విడిటీ ఒత్తిళ్లు, సాంకేతిక స్థాయిలపై ఆధారపడి ఉంటాయి. ఈ నిరంతరం మార్పులు అవకాశాలను కూడా ఇస్తాయి. వీటిని తరచుగా మొమెంటం ఇన్వెస్టింగ్ అని పిలుస్తారు. యాక్టివ్ ఫండ్ అంటే స్థిరమైన ట్రేడింగ్ కాదు. అంటే అవసరమైనప్పుడు చర్య తీసుకునే వెసులుబాటు కలిగి ఉండడంతో పాటు కరెక్షన్ కు ముందు లాభాలను బుక్ చేసుకోవడం లేదా ఊపందుకుంటున్న రంగాల్లో ఈజీగా ప్రవేశించవచ్చు. అస్థిరత తరచుగా తాత్కాలిక తప్పుడు ధరలను సృష్టిస్తుంది. వీటిని మార్కెట్ అనుభవం, సాంకేతిక స్థాయిలు, రిస్క్ అవగాహన మేరకు మనం తీసుకునే నిర్ణయాలపై రాబడి ఆధారపడి ఉంటుంది. మార్కెట్ తీరును బట్టి నిర్దిష్ట అంశాల మేరకు పెట్టుబడి పోర్ట్‌ఫోలియోను ఉంచడంలో కొనుగోలు, అమ్మకం రెండూ ఉండాలని నిపుణులు చెబుతున్నారు. కొన్నిసార్లు అధిక పనితీరు ఉన్న రంగాలకు కేటాయింపులను పెంచితే మంచి లాభాలను పొందవచ్చు. అలాగే కొన్నిసార్లు స్వల్పకాలిక ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉన్న వాటిల్లో పెట్టుబడి పెట్టినా లాభాలకు ఢోకా ఉండదు. ఈటీఎఫ్‌లు లేదా ఇండెక్స్ ఫండ్ల వంటి పాసివ్ ఫండ్లు, మార్కెట్లను చురుగ్గా అనుసరించని, తక్కువ ఖర్చు, రిస్క్ తిరోగమనం, దీర్ఘకాలిక పెట్టుబడిని కోరుకునే వారికి ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు వివరిస్తున్నారు. భారతదేశంలోని మూలధన మార్కెట్ సెంటిమెంట్‌తో ముడిపడి ఉంది. అలాగే ఈ మార్పుల ప్రయోజనాన్ని పొందడానికి యాక్టివ్ ఫండ్ మేనేజ్‌మెంట్ మీకు వెసులుబాటును ఇస్తుంది. రిటైల్ పెట్టుబడిదారులకు, సమతుల్య పోర్ట్‌ఫోలియో అత్యంత వివేకవంతమైన వ్యూహంగా ఉంటుందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. దీర్ఘకాలిక, తక్కువ రిస్క్ సంపద సృష్టి కోసం మూలధనంలో కొంత భాగాన్ని నిష్క్రియాత్మక నిధులకు కేటాయించడం ద్వారా సమతుల్యతను కొనసాగించవచ్చని పేర్కొంటున్నారు. మిగిలిన వాటిని అధిక రిస్క్, మెరుగైన రాబడికి అవకాశం ఉన్న పథకాల్లో పెట్టుబడి పెట్టాలని వివరిస్తున్నారు.

# వినియోగదారులకు షాక్.. ట్రాఫిక్‌లో చిక్కుకుంటే ప్రయాణీకులకు ఛార్జీల మోత..!






వినియోగదారులకు షాక్ ఇచ్చింది.కొత్త ఛార్జింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టింది. ఇది ప్రయాణీకులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇప్పుడు మీ రైడ్ సమయంలో భారీ ట్రాఫిక్ ఉండి ప్రయాణం ఆలస్యం అయితే, దాని ఖర్చును కూడా మీరే భరించాలి. 10 నిమిషాల కంటే ఎక్కువ ట్రాఫిక్ ఆలస్యం అయితే నిమిషానికి రూ.0.50 అదనపు ఛార్జీ వసూలు చేయనున్నారు. దీని గరిష్ట పరిమితి రూ.30గా నిర్ణయించింది.ఈ నిర్ణయం పట్ల మహా నగరాల్లో రాపిడోపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. చాలా మంది వినియోగదారులు ఈ నియమాన్ని అన్యాయం, దోపిడీగా మండిపడుతున్నారు. ట్రాఫిక్ తమ నియంత్రణలో లేనప్పుడు, దానికి వారిపై ఎందుకు ఛార్జీలు విధిస్తున్నారని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. తాము ఇప్పటికే రూ. 40 టిప్ ఇచ్చామని, కానీ ట్రాఫిక్ కారణంగా అదనంగా చెల్లించాల్సి వచ్చిందని వినియోగదారులు అంటున్నారు. ప్రయాణీకుల నియంత్రణకు మించిన దానికి వసూలు చేయడం తప్పు. ఇది పూర్తిగా దోపిడీలా కనిపిస్తోంది అని మండిపడుతున్నారు.ఇటీవల, రాపిడోలో టిప్పింగ్ గురించి కూడా దుమారం రేగుతోంది. ఎందుకంటే కంపెనీ రైడ్ బుక్ చేసుకునేటప్పుడు యాడ్ టిప్ ఆప్షన్ ఇవ్వడం ప్రారంభించింది. దీనికి సంబంధించి, వినియోగదారుల వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మే 21న (సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ) దర్యాప్తుకు ఆదేశించారు. దీని తర్వాత, రాపిడో, ఓలా, ఉబర్ మార్పులు చేశాయి. కానీ ఇప్పటికీ అలాగే ఉందని వినియోగదారులు అంటున్నారు. తాజా నిర్ణయంతో మరింత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్లాట్‌ఫామ్‌లు ఇప్పుడు కస్టమర్ చేతుల్లో లేని పరిస్థితుల నుండి డబ్బు సంపాదిస్తున్నాయని ప్రజలు అంటున్నారు. ఇది నమ్మకాన్ని నాశనం చేసే విషయం. పారదర్శకతను కాపాడుకోవడానికి నియంత్రణ సంస్థలు ఇటువంటి సందర్భాల్లో జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.ప్రస్తుతం, ఈ మొత్తం విషయాన్ని సమీక్షిస్తోంది. కానీ ఇప్పటివరకు రాపిడో నుండి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. వినియోగదారుల ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ప్రభుత్వం దీనిపై కఠిన చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నారు. రాపిడో ఈ చర్య కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఎందుకంటే ఇప్పుడు ప్రయాణీకులు తమ నియంత్రణలో లేని కారణాల వల్ల చెల్లించాల్సి వస్తోంది. ఈ ధోరణి ప్రారంభమైతే, ప్రతి ట్రాఫిక్ సిగ్నల్ కొత్త బిల్లును ఇస్తుంది అని వినియోగదారులు అంటున్నారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.....

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ.

**ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీల అందజేత.**




**గన్నేరువరం, ఈరోజు తెలంగాణ. జూన్ 04(ముడికే రమేష్ యాదవ్):** నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం గన్నేరువరం మండల కేంద్రంలో 307 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా 6 గ్యారంటీలను అమలు చేయడంతో పాటు నిరుపేదలకు 5 లక్షల రూపాయల పెట్టుబడితో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి నిరుపేదలకు గృహ వసతి కల్పిస్తుందని అన్నారు. అర్హులందరూ అధికారులు సూచించిన నిర్ణీత కొలతలతో ఇల్లు నిర్మించుకుని లబ్ది పొందాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఏ ఒక్కరికి ఒక్క రూపాయి కూడా లంచంగా ఇవ్వకూడదని అన్నారు. గత పాలకులు ఇందిరమ్మ ఇండ్లను కాదని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తానని ప్రగల్భాలు పలికి ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు లేని ఏ ఒక్క గ్రామం లేదని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేవలం నిరుపేదలకు మాత్రమే న్యాయం జరుగుతుందని కొనియాడారు. లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి 5 లక్షల రూపాయలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి ఎం గంగాధర్ ,మండల ప్రత్యేక అధికారి రామానుజా చారి, ఎంపీడీవో శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముసుకు ఉపేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి జువ్వాడి మన్మోహన్ రావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి, చిటుకూరి అనంతరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాతంగి అనిల్, నల్ల చంద్ర రెడ్డి, ఒడ్నాల నరసయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్ రెడ్డి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఖానాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఖానాపురం: జూన్ 4 ఈరోజు తెలంగాణ ప్రతినిధి మిమిక్రీ యాకన్న:** ఇబ్రహీంపట్నం పరిధిలోని ఖానాపూర్ గ్రామం లో రెవిన్యూ సదస్సును ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. భూ సమస్యలు ఉన్నవారు ఈ సదస్సు ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.

# దేశ రక్షణలో జవాన్ల సేవలు మరువలేనివి ఎస్ఐ మాలోత్ సురేష్




**నర్సింహులపేట,జూన్04... ఈరోజు తెలంగాణ మండల ప్రతినిధి కోమీరే యాకయ్య.**భారత సైనికుల సేవలు మరువలేనివని మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట ఎస్సై మాలోత్ సురేష్ బుధవారం అన్నారు.ఆపరేషన్ సింధూర్ యుద్ధంలో భాగంగా సైనికులు చూపిన తెగువకు మండల కేంద్రానికి చెందిన జవాన్ లు ఊదరి యాకయ్య,గుండగాని నాగరాజులను స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా శాలువాతో సన్మానించారు.అనంతరం సైనికులకు సంఘీభావంగా త్రివర్ణ పథకాలతో జై హింద్ జై భారత్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రదాడులతో దేశాన్ని అల్లకల్లోలం చేయాలని చూస్తున్న అగ్రమూకలకు భారత సైన్యం తగిన బుద్ధి చెబుతుందని,దేశరక్షణలో సైనికులు ప్రాణాలు తెగించి పోరాటం చేస్తున్నారని తెలిపారు.వీరమరణం పొందిన భారత ఆర్మీ జవాన్ లు మురళి నాయక్,బిఎస్ఎఫ్ ఏఎస్ఐ ఇంతియాజ్ లకు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జాతీయవాదులు కొండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి,సూరబోయిన సందీప్,నెలకుర్తి సత్యనారాయణ రెడ్డి,కొమ్ములవంచ మాజీ సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు,మంచాల శ్రీశైలం,జెట్టి రాంమూర్తి,సిరి నాయక్,సురేష్ నాయక్,ఆకుల వంశీ,ఎరనాగి కుమార్, పొడుపుగంటి అంజి తదితరులు ఉన్నారు.

# మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు..

ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది.వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి.. ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి.. జూన్ 05 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 99,180 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,910 గా ఉంది. 10గ్రాముల గోల్డ్ ధరపై రూ.10 మేర పెరిగింది.

# స్వయంభువుడు తాడ్ బండ్ వీరాంజనేయుడు



**భాగ్యనగరంలో ఏటా నిర్వహించే హనుమాన్ జయంతి వేడుకల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. స్వామివారీ సేవలతో మొదలయ్యే ఈ వేడుకలు శోభాయత్రతో ఘనంగా ముగుస్తాయి. ఏటా చ్కెత్ర పౌర్ణమిరోజు హన్ మాన్ (చిన్నజయంతి), వ్కెశాఖ బహుళదశమినాడు (పెద్ద హను మాన్) జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. లక్షలాది దీక్షాపరులు, భక్తులు స్వామివారిని దర్శించుకొని తరిస్తారు. ముఖ్యంగా పెద్ద హన్ మాన్ జయంతి సందర్భంగా మూడురోజుల పాటు హెూమం యాగాదులు నిర్వహిస్తారు. నేడు పెద్ద హనుమాన్ జయంతి ఈ సందర్బంగా సికింద్రాబాద్ లోని సిక్ విలేజ్ లో ఉండే ప్రముఖ హనుమాన్ టెంపుల్ తాడ్ బండ్ వీరాంజనేయస్వామి దేవాలయం పై ప్రృతేక కథనం.**





– తాడ్ బండ్ ప్రాంతంలో నెలకొన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం స్వయంభువుడని ప్రతీతి. మొగలులు, రాజపుత్రులు, కుతుబ్ షాహీలు ఈ దేవాలయం కోసం కొన్ని అభివృద్ధి పనులు చేసినట్లు చెబుతుంటారు.
– ఇక్కడ ఉన్న మరో ప్రత్యేకత ఏంటంటే... హనూమాన్ వైవాహిక జీవితానికి సంబంధించిన విశేషాలు శిలాఫలకం పై ఉంటుంది. నవ వ్యాకరణంలో చివరి నాలుగు అంకాలను పూర్తి చేయాలంటే ఖచ్చితంగా గృహస్తుడై ఉండాలని, ఇందుకోసం తన కమార్తె సువర్చలను వివాహం చేసుకోవాలని స్వామివారికి గురువైన సూర్యుడు సూచిస్తాడు. ఇందుకు అంగీకరించిన ఆంజనేయుడు ఆమెను వివాహమాడతాడు. కానీ, ఆపై బ్రహ్మచారిగానే కొనసాగాడు. ఇక సువర్చల స్వామివారి ధ్యానంలోనే తన శేష జీవితాన్ని గడిపేస్తుంది. ఇక్కడ వీరిద్దరి ప్రతిమలు ఇక్కడ మనకు గోచరిస్తాయి.
– గర్భాలయం మొత్తంను గ్రానైట్ రాయితో నిర్మించారు. ముఖమండపం విశాలంగా ఉంటుంది. విమాన గోపురం, మహారాజ గోపురాలతో శోభాయమానంగా ఉంటుంది.
– 40 రోజులపాటు జరిగే మండల దీక్షలు, మండల ప్రదక్షిణాలు, మండల అభిషేకాల కోసం తెలుగు రాష్ట్రాల నుంచే కాదు, పొరుగు ప్రాంతాల నుంచి కూడా భక్తులు ఈ దేవాలయానికి వస్తుంటారు. మండల ప్రదక్షిణాలు మరియు పూజల కోసం ప్రత్యేకంగా నలభై రోజులపాటు ఇక్కడే ఉండాలని కోరుకుంటారు.
– భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వాకులు పలు సత్రాలను నిర్మించారు. సత్రాలతో పాటు భోజనశాలలు తదితర సౌకర్యాలు ఈ మందిరంలో భక్తుల కోసం ఏర్పాటు చేశారు.
– ఈ ఆలయం రజత, బంగారు జూబ్లీ ఉత్సవాలను కూడా జరుపుకుంది
– ప్రతి మంగళ, శనివారాలలో ఇక్కడ కోలాహలం మాములుగా ఉండదు. వేల సంఖ్యలో స్వామివారి దర్శనార్థం తరలివస్తుంటారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది అన్ని రకాల వసతులను విస్తృతంగా ఏర్పాటు చేస్తారు.
– వాహన పూజకు ఈ ఆలయం బాగా ఫేమస్.
– తక్కువ సొమ్ముతో పెళ్ళి వేడుకలు, ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలకు నిర్వహించుకునేందుకు ఓ కళ్యాణ మండపం కూడా ఉంది. కళ్యాణ మండపం అద్దెకు తీసుకున్నవారికి అధిక గదులు కేటాయిస్తారు. (కళ్యాణ మండపం బుకింగ్ కోసం : శ్రీ క్యాస లక్ష్మీ నారాయణ, ట్రస్టీ ఫోన్ నెం: 040 – 656 41 658. గదుల కేటాయింపుల కోసం ఫోన్ నెం. 040 –664 99 966, 98490 18297)

దర్శన వేళలు :
– ప్రతిరోజూ (మంగళ, శనివారాలలో తప్ప) ఉదయం 5. 00 గంటల నుండి 11.30 వరకు, సాయంత్రం 4.00 గంటల నుండి 8.30 వరకు.
– మంగళవారం ఉదయం 4.00 గంటల నుండి 12.00 వరకు, సాయంత్రం 4.00 గంటల నుండి 9.00 వరకు
– శనివారం ఉదయం 4.00 నుండి 12.30 వరకు

**మంగళ, శనివార అభిషేకాల సమయం :**
– అభిషేకం ఉదయం 4.00గంటలకు
– మిగతా రోజులలో అభిషేకం ఉదయం 5.00 గంటలకు. (అభిషేకం తరువాత సింధూర అలకారం మరియు విశ్వరూప అలంకారం ఉంటాయి)


వాహన పూజ మరియు అర్చన సమయ వేళలు :
– ప్రతిరోజూ (మంగళ, శనివారాలు తప్ప) ఉదయం 8.30 గంటలనుండి 11.00 వరకు తిరిగి సాయంత్రం 4.30 గంటలనుండి 8.00 వరకు– మంగళవారం ఉదయం 8.30 గంటలనుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 గంటలనుండి 8.30 వరకు.– శనివారం ఉదయం 8.30 గంటలనుండి 11.30 వరకు, సాయంత్రం 4.30 గంటలనుండి 10.00 వరకు. హనూమాన్ జయంతి సందర్భంగా భక్తులు కోలాహలంగా నిర్వహించే శోభాయాత్ర ఈ తాడ్ బండ్ ఆలయం వద్దే ముగుస్తుంది. దీంతో ఇక్కడ పోలీసులు ప్రత్యేకమైన నిఘాతోపాటు గట్టి భద్రత చర్యలు తీసుకుంటారు.

# శనీశ్వరుడి ప్రత్యేకతలు




హిందూ సంస్కృతీ, సంప్రదాయాలలో శనిగ్రహానికి విశిష్టమైన ప్రాధాన్యత వుంది. కాలమానప్రకారం చంద్రదు పక్షంలోని పదమూడవ రోజును త్రయోదశి అని అంటారు. ఇది సంవత్సరంలో పన్నెండుసార్లు వస్తుంది. ఇందులో కొన్నింటికి హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత వుంది. శనికి త్రయోదశి అంటే చాలా ఇష్టం. అందుకే శనివారంనాడే శనిగ్రహానికి పూజలు నిర్వహిస్తారు. ఏ త్రయోదశి అయితే శనివారంరోజు సంభవిస్తుందో.. ఆరోజున శని విగ్రహాన్ని "శనీశ్వరుడి"గా పిలుచుకుంటారు. ఇటువంటి సమయంలో శని మానవులు కోరయున్న యోగాలను అందించి, మూడు దోషాలను దూరం చేస్తాడని ప్రజలు విశ్వసిస్తారు. మొత్తం నవగ్రహాలకు ఈ శనీశ్వరుడు అధిపతి. పురాణాలప్రకారం త్రయోదశినాడు శనైశ్చరుని భక్తితో ఆరాధించిన వారికి ఎటువంటి అవాంతరాలు కలగుండా.. వారికి శుభం జరుగుతుందని తెలిపి వుంది. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది. అదే శనిగ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి ఏకంగా 30 సంవత్సరాల కాలం పడుతుంది. అందుకే శనిగ్రమాన్ని "మందుడు" అని మహర్షులు పేరు పెట్టారు. అంతేకాదు... శనిగ్రహుడు జీవరాసులను సత్యమార్గంలో నడిపించడానికి అవతరించాడని కూడా వారు పేర్కొంటున్నారు. సాధారణంగా చాలామంది శని పేరు వినగానే అందరూ భయపడిపోతారు. ఆందోళనలకు గురి అవుతుంటారు. అయితే ఆయన్ని భక్తితో శ్రద్ధగా కొలిస్తే.. సకలఐశ్వర్యాలతోపాటు శుభాలను ప్రసాదిస్తాడని నమ్ముతారు. శనివారం – త్రియోదశినాడు నల్లటి దుస్తులు ధరించి, శనిస్వామికి నువ్వులనూనెతో అభిషేకం చేయిస్తే సంతోషిస్తాడని భక్తులు నమ్ముతుంటారు. మందపల్లి మందుడు :తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట మండలంలో మందపల్లి అనే గ్రామం వుంది. ఈ గ్రామంలోనే ప్రాచీనమైన శనీశ్వరాలయం వుంది. ఈ ఆలయానికి దగ్గరలోనే ధండిచి మహర్షి ఆలయం కూడా వుంది. పురాణాల ప్రకారం.. ధండిచి మహర్షి అసురులను చంపడానికి ఇంద్రుడికి తన వెన్నుముకను దానంగా ఇచ్చాడు. మందపల్లి శనీశ్వర స్వామి ఇతర ఆలయాలకు కాస్తంత భిన్నం. శత్రు, రోగ, రుణ బాధల నుంచి విముక్తి కోసం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. జాతక చక్రంలో శనితో సమస్యలున్నవారు కూడా వస్తుంటారు. పూర్వం అశ్వత్థ్, పిప్పలాదులనే రాక్షసులు ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునే మునులను సంహరించి వారిని భక్షించేవారట. అప్పుడు వారంతా వెళ్లి అక్కడే పరమేశ్వరుని తపస్సులో ఉన్న శనీశ్వరునితో మొరపెట్టుకున్నారట. వారి ఆవేదనలను విన్న శనీశ్వరుడు ఆ రాక్షసులను హతమార్చాడు. అసుర సంహారం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించుకునేందుకు మందపల్లిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశాడట. అప్పట్నుంచి ఆ ఆలయం శన్కెశ్చర క్షేత్రంగా పేరుపొందింది. అర్ధాష్టమశనితోనూ బాధపడేవారు ఈ స్వామికి త్కెలాభిషేకం జరిపిస్తే అవన్నీ తొలగిపోతాయని ప్రతీతి. ఇటీవలే కర్ణాటకలోని ఉడుపిలో దేశంలోనే అతిపెద్దద్కెన శనీశ్వరుడి విగ్రహాన్ని (23 అడుగులు) ఆవిష్కరించారు.

# వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః



పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవ సరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

# హడావుడిగా స్నానం చేయడం సరైంది కాదు!



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి స్నానం ఎలా చేయాలోనన్న విషయం అస్సలు తెలియదు. హడావుడిగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అలా నాలుగు మగ్గులు ఒంటి మీద నీళ్లు చల్లుకుని స్నానం అయ్యిందనిపించుకుని పనులకు బయలుదేరడం.. ఇలా చాలామంది చేస్తుంటారు. మరికొంత మంది అసలు మొత్తం శరీరం తడవకుండానే స్నానం అయిపోయిందనిపిస్తుంటారు. అయితే.. ఈ విధంగా స్నానం ఆచరించడం ఏమాత్రం సరైంది కాదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. స్నానం ఆచరించుటకు సరైన విధి వుంది. దాని ప్రకారం నడుచుకుంటేనే స్నానం ఆచరించినట్లవుతుంది. దీని గురించి తెలుసుకోవడం కంటే.. మరో విషయాన్ని తెలుసుకోవాల్సి వుంది. స్నానాలు పలురకాలుగా వుంటాయి. అవేమిటంటే.. సముద్రస్నానం : స్నానాలన్నింటిలో ఇది ఎంతో శ్రేష్టమైంది. ఎందుకంటే ఆ నీటిలో ఉప్పు ఉంటుంది. ఉప్పు వలన శరీరంలోని మలినాలు పూర్తిగా నశించి.. శుభ్రం అవుతారు. అప్పుడు ఎంతో హాయిగా అనుభూతి పొందుతారు. నదీ స్నానం : సముద్ర స్నానం తర్వాత ఉత్తమమైంది నదీ స్నానం. ఉదయాన్నే నదీ స్నానం చేయటం వలన చర్మరోగాలు దరిచేరవు. నదులు కొండలూ, కోనలు, చెట్లూ అడవుల గుండా ప్రవహించడం వలన వాటిలో ఎన్నోఔషధ విలువలు చేరుతాయి. అందకే నదీ స్నానం ఆరోగ్యదాయకం అని చెప్తారు. పుష్కర స్నానం : పుష్కర సమయంలో స్నానం చేయడం వలన స్త్రీ, పురుషుల చేత పుట్టినప్పటి నుంచీ చేయబడిన పాపం తొలిగిపోతుంది అని నమ్మకం. ఆ సమయంలో మనమే కాదు, ముక్కోటి దేవతలు నదిలో స్నానం ఆచరించి తరిస్తారని భక్తుల విశ్వాసం.
ఇంట్లో స్నానం : పుష్కరస్నానం తర్వాత వచ్చేది ఇంట్లో చేసే స్నానం. ఎక్కువ వేడిగానీ, బాగా చల్లగా ఉన్న నీటితో గానీ స్నానం చేయకూడదు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం వలన శరీరానికి హాయి చేకూరుతుంది. రోగులు, చిన్నపిల్లలు దీనికి మినహాయింపు. హడావుడిగా కాకుండా ఒక పద్ధతిలో స్నానం ఆచరించాల్సి వుంటుంది. స్నానం చేయటం అనేది ఒక విధి మాత్రమే అనుకుని ముగించుట కన్నా అది ఒక భోగంలా సంతృప్తిగా అనుభవించుట నేర్చుకోవాలి. అందుకే ఆనాడు స్నానఘట్టాలు, స్నాన గదులకు మన వారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వుంటారు.

# సౌత్‌లో ఎంట్రీ ఇస్తోన్న
# కపూర్ వారసురాలు!



బాలీవుడ్ అంతా ఇప్పుడు టాలీవుడ్ వైపు తొంగి చూస్తోన్న సంగతి తెలిసిందే. అందులోనూ హీరోయిన్లు పిలుపాస్తే ఎగిరెళ్లిపోదామని సిద్దంగా ఉన్నారు. దీపికా పదుకొణే..జాన్వీకపూర్..అలియాభట్.. కియారా అద్వాణీ ఎంట్రీ ఇవ్వడంతో! మిగతా భామల్లో ఉత్సాహం ఉరకలేస్తుంది. ఛాన్స్ రావాలేగానీ! హీరోతో ఇమేజ్ తో పనిలేకుండా పనిచేయడానికి సిద్దంగా ఉన్నారు. తెలుగు సినిమాకి పాన్ ఇండియాలో ఏర్పడిన క్రేజ్ తోనే ఇదంతా సాధ్యమైంది.ఈ నేపథ్యంలో తాజాగా కపూర్ వారసురాలు సౌత్ ఎంట్రీకి రెడీ అయింది. సంజయ్ కపూర్..మహీప్ కపూర్ కుమార్తె షానయా కపూర్ మాలీవుడ్లో ఎంట్రీ ఇస్తుంది. మోహన్ లాల్ ప్రధాన పాత్ర పోషిస్తోన్న 'వృషభ' సినిమాతో ఎంట్రీ ఇస్తోంది.ఇందులో షానయా పాత్ర పవర్ ఫుల్ గా ఉంటుందిట. తండ్రీ-కుమారుడి మధ్య ఉండే ప్రేమ ద్వేషం ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. దీన్ని పాన్ ఇండియాలో భారీ ఎత్తున రిలీజ్ చేస్తున్నారు.ఈ సినిమా షూటింగ్ ఈనెలలోనే ప్రారంభం కానుంది. దీంతో షానయ కపూర్ దక్షిణాది పరిశ్రమలో డెబ్యూ కన్ఫమ్ అయినట్లు చెప్పొచ్చు. ఈ భామ కరణ్ జోహార్ సినిమాతో బాలీవుడ్ కి పరిచయమైంది. కానీ అక్కడింకా బిజీ నటి కాలేదు. తల్లిదండ్రుల సహకారం ఉన్న షానయా ఇంకా కెరీర్ ఆరంభ దశలోనే కనిపిస్తుంది. వృత్తిగత విషయాలకన్నా అమ్మడి పేరు తరుచూ ఎఫైర్ల విషయంలో వినిపిస్తుంది.తాజాగా సౌత్ ఎంట్రీ ఖరారైన నేపథ్యంలో ఇకపై నైనా కెరీర్ పై సీరియస్ గా ఉండే ఛాన్స్ ఉంది. తొలి నటులంతా తెలుగు సినిమాల్లో సత్తా చాటుతోన్న సంగతి తెలిసిందే. జాన్వీకపూర్.. దిశా పటానీ లాంటి భామలు దూసుకుపోతున్న వైనం కనిపిస్తూనే ఉంది.కొత్త భామలు సైతం అంతే ఉత్సాహంతో సత్తా చాటడానికి రెడీ అవుతున్నారు. అనీల్ కపూర్ వారసురాలు సోనమ్ కపూర్ కూడా ఇటీవలే మళ్లీ బాలీవుడ్ కి కంబ్యాక్ అయిన సంగతి తెలిసిందే. పెళ్లి..పిల్లల తర్వాత అమ్మడు కొంత గ్యాప్ తీసుకుంది. కంబ్యాక్ నేపథ్యంలో తెలుగు సినిమాలపై దృష్టి పెడుతుందని ప్రచారం సాగుతోంది.

# పొట్టి నిక్కరులో కృతి..
# వర్షంలో అలా..



కృతి సనన్ తెలుగు ప్రేక్షకుల కు పరిచయమే. మహేష్ వన్ నేనొక్కడినే సినిమా తో ఇక్కడి వారికి పరిచయం అయ్యింది. ఆ మూవీ లో కృతి అందాల కు అందరూ ఫిదా అయ్యారు. కానీ ఆ సినిమా అనుకున్నంత పెద్ద క్లిక్ కాకపోవడంతో ఆమె తెలుగు తెరకు దూరయమ్యారు. బాలీవుడ్ లో మాత్రం వరస సినిమాలు చేసుకుంటూ స్టార్ హీరోయిన్ స్థాయికి ఎదిగింది. అయితే చాలా కాలం తర్వాత కృతి సనన్ ఇటీవల ఆదిపురుష్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ పై విమర్శలు వచ్చినా కృతి నటన కు మాత్రం మంచి మార్కులు పడ్డాయి. సీతగా కృతి నటన కు అందరూ మంత్రముగ్ధులైపోయారు.ఈ అందాల భామ సోషల్ మీడియా లోనూ చాలా చరుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోల ను షేర్ చేస్తూ ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా కొన్ని ఫోటోలు షేర్ చేసింది. వర్షాకాలం మొదలవ్వడంతో ఆ వర్షంలో గొడుగు తో క్యూట్ ఫోజులు ఇచ్చింది. పింక్ కలర్ మినీ జంప్ సూట్ ధరించింది. తన థైస్ కనిపించేలా షో చేస్తూ అందంగా నవ్వుతూ కనిపించింది. ఈ ఫోటోలు ఇప్పుడు అందరి నీ విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి.ఇదిలా ఉండగా ఆదిపురుష్ మూవీ పై కృతి చాలా ఆశలు పెట్టుకుంది. కానీ ఆ మూవీ ఊహించినంత క్లిక్ కాకపోవడంతో ఆమె ఆశలన్నీ అడియాశలయ్యాయి. ఈ మూవీ రిజల్ట్ ఎఫెక్ట్ కృతి తన రెమ్యూనరేషన్ కూడా తగ్గించేకుందనే టాక్ నడస్తోంది.ఇదిలా ఉండగా కృతి సనన్ తన సోదరి నూపూర్ సనన్ తో కలిసి తన సొంత ప్రొడక్షన్ హౌస్ ను ప్రారంభించింది. ప్రొడక్షన్ హౌస్ కి బ్లూ బటర్ఫ్లై హౌస్ అని పేరు పెట్టారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా లో ఆమె స్వయంగా వెల్లడించారు. దానికి క్యాప్షన్ గా "గేర్ మార్చడానికి సమయం వచ్చింది!" అని పెట్టడం విశేషం.ఇక కృతి సోదరి నుపూర్ సైతం టాలీవుడ్ లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడాని కి రెడీ అయ్యింది. టైగర్ నాగేశ్వరరావు చిత్రం లో రవితేజ తో రొమాన్స్ చేస్తూ నూపూర్ టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇస్తోంది.



# పాయల్ రాజ్ పుత్‌కి
# వచ్చిన అవకాశాలు చెడదీసారా?

'ఆర్ ఎక్స్-100' చిత్రంతో హీరోయిన్ గా పరిచయమైన పాయల్ రాజ్ పుత్ సుపరిచితమే. తొలి సినిమా సక్సెస్ తోనే అమ్మడికి టాలీవుడ్ లో బోలెడంత గుర్తింపు దక్కింది. హాట్ అప్పీరియన్స్ తో కుర్రాళ్ల హృదయాల్లో కలల రాణి అయింది. ఆ తర్వాత వరుసగా నాలుగైదు సినిమాలు చేసింది.అయితే ఈవేవి పెద్ద సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇటీవలే తనని మిస్ గైడ్ చేసారని..ఆ కారణంగానే బిజీ స్టార్ కాలేకపోయినట్లు తెలిపింది. అయితే ఆ మిస్ గైడ్ ఎలా జరిగిందన్నది తాజా వెలుగులోకి వచ్చింది.తొలి సినిమా విజయం తర్వాత చాలా అవకాశాలు వచ్చాయట. చాలా మంది నిర్మాతలు అడ్వాన్సులు ఇస్తామని..తమ సినిమాలో నటించాలని బ్రతిమలాడేవారుట. అలాగే దర్శకులు హీరోల సరసన మంచి రోల్స్ రాసారుట.అయితే పాయల్ చుట్టూ ఉన్నా వారు మాటలు విని మోసపోయినట్లు తెలిసింది. చుట్టూ ఉండే భజన బ్యాచ్ ఆ దర్శకుడితో సినిమా వద్దు...ఆ నిర్మాత వద్ద అడ్వాన్స్ తీసుకోవద్దు.. తీసుకుంటే ఇబ్బందులో పడతాం..నేను చెప్పినట్లు చేయండి..అన్నీ సక్రమంగా జరుగతాయని చుట్టూ ఉన్న కొంత మంది గందరగోళానికి గురిచేసారుట.అప్పుడు హైదరాబాద్ లో ఒంటరిగా ఉండటం..తోడుగా ఎవరూ లేకపోవడంతో వాళ్ల మాటలపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వచ్చిందని...వాళ్లు చేసే..చెప్పేవన్ని..అబద్దాలు.. మోసపూర్తి పనులు అని తెలుసుకోడానికి చాలా సమయం పట్టిందిట. ఈ లోపే జరగాల్సిన నష్టమంతా జరిగిపోయిందని తెలుస్తోంది. ఈ రకమైన పద్దతి ఏ పరిశ్రమలోనూ లేదని...టాలీవుడ్ లోనే ఇలా వెనుకబడి వేధించేవారు..భజన చేసేవారు ఉన్నారని తెలిపింది. ఒంటరిగా ఉండటం వల్ల కూడా చాలా మంది తన దగ్గర అడ్వాటేంజ్ తీసుకోవాలని చూసినట్లు చెప్పుకొచ్చింది. మధ్య వర్తులు తమ వ్యక్తిగత విషయాల్ని తన కెరీర్ లోకి తీసుకొచ్చి ముడిపెట్టే వారని.. అడ్వాన్సులు ఇస్తామన్న నిర్మాతలు చివరి నిమిషంలో వెనక్కి తగ్గడానికి అది ప్రధాన కారణమని తెలిపింది. ప్రస్తుతం ఈ బ్యూటీ 'మంగళవారం' అనే థ్రిల్లర్ సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే.